# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికారసంస్థ

**ఇందిరా గాంధి మున్సిపల్ కార్పోరేషన్ స్టేడియం ,లబ్బీపేట , విజయవాడ -10.**

PH.NO. 0866 - 2499699, EMAIL:pro-saap@outlook.com,


**తేది:26.05.2022**

## పత్రికా ప్రకటన

## జఫ్రీన్ ను సత్కరించిన శాప్

విజయవాడ , మే 26 : రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యములో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో... బ్రెజిల్ లో జరిగిన డెఫ్ లింపిక్స్ 2021 లో టెన్నిస్ డబుల్స్ విభాగంలో కాంస్య పతకం సాధించిన రాష్ట్ర క్రీడాకారిణి షేక్ జఫ్రీన్ ను రాష్ట్ర పర్యాటక, యువజనాభ్యుదయ, సాంస్కృతిక, క్రీడల శాఖా మంత్రి శ్రీమతి ఆర్.కె. రోజా, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, ఎండీ ఎన్. ప్రభాకర రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీమతి ఆర్.కె. రోజా మాట్లాడుతూ.... షేక్ జఫ్రీన్ ఆంధ్రప్రదేశ్ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేశారన్నారు. జఫ్రీన్ సాధించిన విజయం చూసి ఏపీ గర్వపడుతోందన్నారు.

**@ షేక్ జఫ్రీన్ స్ఫూర్తిగా తీసుకోవాలి: బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి**

శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ... డెఫ్ లింపిక్స్ లో షేక్ జఫ్రీన్ పతకం సాధించడం వెనుక ఉన్న తన కష్టాన్ని మనమందరం ఒకసారి గుర్తించాలన్నారు. ఆమెను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తను ఒక్క రాత్రిలో లో స్టార్ అవ్వలేదు, తన జీవితంలో ఆర్థికంగా ఎన్నో కష్టాలు పడి ఎన్నో ఇబ్బందులు పడి మన భారతదేశం తరపున ఆడి ఈ రోజు మనమందరం గర్వించే విధంగా ఒక పతకం సాధించింది అంటే దానికి ఆమె ఎన్ని ఇబ్బందులు పడిందో మీ అందరు ఒక్కసారి ఆలోచించాలన్నారు.

**@ నేటి యువతకు స్ఫూర్తి దాయకం : శాప్ ఎండీ ఎన్ ప్రభాకర రెడ్డి**

చిన్నప్పటి నుంచి అనేక సవాళ్లను దాటుకుని ఇవాళ అంతర్జాతీయ స్థాయిలో జఫ్రీన్ డెఫ్ లింపిక్స్ లో పతకం సాధించడం నేటి యువతకు స్ఫూర్తి దాయకం అని శాప్ ఎండీ ఎన్ ప్రభాకర రెడ్డి కొనియాడారు. జఫ్రీన్ కు అత్యున్నత శిక్షణ అందించేందుకు, బ్రెజిల్ లింపిక్స్ లో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్ ) రూ . 7 లక్షల ఆర్థిక సాయాన్ని అందించి ప్రోత్సహించిందని చెప్పారు.

**పరిపాలనాధికారి**

**శాప్**